జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

మంగళవారం | 21 | ఏప్రిల్ | 2026 • పేజీలు : 8


## కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజాజ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం రూ.198 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునర్ అభివృద్ధి నిర్మాణ పనులకు, అలాగే రూ.3.70 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న కాళేశ్వరం బస్టాండ్ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్, పార్లమెంట్ సభ్యులు వేం రెడ్డి నరేందర్ రెడ్డి, వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని

మిగతా 2 లో...





- బ్యారేజ్ పిల్లర్ల వద్ద బోర్ రిగ్స్ పనుల పరిశీలన
- అద్భుతమని భ్రమలు కల్పించి 2018 లో గత ప్రభుత్వం ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారు
- 2023లో మేడిగడ్డ కుప్ప కూలింది
- దీనికి కారణమైన దోషులను వదిలేదే లేదు
- కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్లు చేసి రైతులకు నీరు అందిస్తాం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## మేడిగడ్డ బ్యారేజ్ ను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 20 (ప్రజాజ్యోతి):** మేడిగడ్డ బ్యారేజీని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, ఎన్ డి ఎస్ ఏ చైర్మన్ అనిల్ జైన్, మరియు ఉన్నతాధికారులతో కలిసి సోమవారం రోజున బ్యారేజ్ ని సందర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు 20, 21, 22 వద్ద బోర్ రిగ్స్ ద్వారా జియో టెక్నికల్ , జియో ఫిజికల్, జీపీఆర్, శాంపిల్స్ సేకరణను పరిశీలించరు.520 బోర్ రిగ్స్ ద్వారా శాంపిల్స్ సేకరించి సి డబ్ల్యూ టిఆర్ఎస్ కు పంపనున్నట్టు తెలిపారు.అక్కడ ల్యాబ్ లో పరీక్షల అనంతరం బ్యారేజ్ డ్యామేజీపై పూర్తి అవగాహన రానుందనీ ఆయన అన్నారు. బ్యారేజ్ వద్ద సీకేంట్ పైల్స్ కు సంబంధించి ప్యారలల్ క్రాస్ హోల్ సెస్మిక్ టెస్ట్ వివరాలను ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అనంతరం మీడియా సమావేశంలో సీఎం మాట్లాడుతూ అద్భుతమని భ్రమలు కల్పించి 2018లో గత ప్రభుత్వం ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందారని 2023లో మేడిగడ్డ కుప్పకూలిందని దీనికి కారణమైన దోషులను వదిలేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఊరికే వదిలేయకుండా రిపేర్లు చేసి రైతులకు నీరు అందిస్తామని ఆయన అన్నారు.



## ప్రతి బాలబాలిక పాఠశాలకు – కలెక్టర్ పిలుపు

- బడి బాటపై ప్రత్యేక దృష్టి, చదువే భవిష్యత్తు – బడి బాటకు ఊతం
- విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 ( ప్రజాజ్యోతి ):** ప్రతి బాలబాలిక పాఠశాలకు వెళ్లాలని, బడి బాటపై ప్రత్యేక దృష్టి సారించాలని, చదువే భవిష్యత్తు అని, విద్యాభివృద్ధికి సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాలో విద్యా ప్రమాణాల పెంపు, కొత్త విద్యార్థుల నమోదుపై ఎంఈఓలు, సిహెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో క్షుణ్ణంగా చర్చించి, పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 21, 22వ తేదీల్లో చేపట్టే "బడి బాట" ప్రత్యేక నమోదు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో గరిష్ట నమోదు సాధించేందుకు ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేను క్రమబద్ధంగా నిర్వహించి పాఠశాలకు వెళ్లని పిల్లలు, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులు, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించాలని ఆదేశించారు. గుర్తించిన ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు

మిగతా 2 లో...

## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ఒక గొప్ప అవకాశం

**హనుమకొండ, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి )** యువతకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన “ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం” ఒక గొప్ప అవకాశం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ పథకానికి సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ పథకం ద్వారా యువతకు ప్రముఖ కంపెనీలలో ఇంటర్న్ షిప్ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. 2024–2025 బడ్జెట్ లో ప్రకటించిన ఈ పథకం ప్రస్తుతం మూడవ దశలో కొనసాగుతున్నదని చెప్పారు. ఇంటర్న్ షిప్ కాల వ్యవధి 6 నెలలు లేదా 9 నెలలు ఉండగా, ఎంపికైన అభ్యర్థులకు



మిగతా 2 లో...

## రెండు అధికారిక వైన్ షాపులు.. గ్రామపంచాయతీ అనుమతి లేదు..?

### మూడోది అక్రమ దందా కేంద్రం..!

- - పర్వతగిరిలో వైన్ సిండికేట్ బహిరంగం..
- - గ్రామపంచాయతీ మౌనం వెనుక రహస్య మేంటి..?





**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి)** మండల కేంద్రం పర్వతగిరిలో మద్యం వ్యాపారం చుట్టూ సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే “మూడో వైన్ షాప్” అక్రమంగా నడుస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా ఉన్న వేళ, తాజాగా మరింత కీలక సమాచారం బయటకు రావడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం,

మిగతా 2 లో...

## కాళేశ్వర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ

(మొదటి పేజీ తరువాయి...)

దర్శించుకుని మహా రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శుభానంద దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులకు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు.కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం ఒక గొప్ప అవకాశం

(మొదటి పేజీ తరువాయి...)

నెలకు రూ.9,000 స్టైపెండ్ తో పాటు ఒకసారి చెల్లించే రూ.6,000 గ్రాంట్ అందించబడుతుందని తెలిపారు. అదేవిధంగా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనల కింద బీమా రక్షణ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా యువతకు వాస్తవ వ్యాపార వాతావరణంలో అనుభవం, నైపుణ్యాభివృద్ధి, మరియు భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెరుగుతుందని కలెక్టర్ వివరించారు. అర్హతలు: ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ లేదా పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుతం డిగ్రీ లేదా పీజీ కోర్సులు (బీఏ, బీకాం, బీఎస్సీ, బీసీఏ, బీబీఏ, బీఫార్మా, బీఈ, బీటెక్, ఎంఏ, ఎంకాం, ఎంసీఏ, ఎంటెక్ మొదలైనవి) అభ్యసిస్తున్న వారు ఈ పథకానికి అర్హులు కారు.అభ్యర్థులు అధికారిక పోర్టల్ లో మొబైల్ నంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకొని, ఆధార్ ఈ–కేవైసీ ద్వారా ఈమెయిల్ ధృవీకరణ పూర్తి చేయాలి. అనంతరం విద్యా అర్హతలకు సంబంధించిన పత్రాలను జేపీఈజీ లేదా పిడిఎఫ్ రూపంలో అప్లోడ్ చేసి, తమ అర్హతలకు అనుగుణంగా గరిష్టంగా మూడు ఇంటర్న్ షిప్ అవకాశాలను ఎంపిక చేసుకొని దరఖాస్తు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. మరిన్ని వివరాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800 116 090 ను సంప్రదించవచ్చని, అలాగే జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను 9441903435 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ రవి, డిఆర్ ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో గంగాధర తాసిల్దార్ అంబటి రజిత పూజలు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 20** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం అక్షయ తృతీయ పర్వదినానికి పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గంగాధర తాసిల్దార్ అంబటి రజిత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# రెండు అధికారిక వైన్ షాపులు.. గ్రామపంచాయతీ అనుమతి లేదు..?






(మొదటి పేజీ తరువాయి...)

పర్వతగిరిలో ప్రస్తుతం నడుస్తున్న రెండు అధికారిక వైన్ షాపులకే ఇప్పటివరకు గ్రామపంచాయతీ నుంచి అవసరమైన అనుమతులు పొందలేదని తెలుస్తోంది. ఇదే నిజమైతే, చట్టపరంగా ఈ రెండు షాపుల కార్యకలాపాలపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, మూడో వైన్ షాప్ పేరుతో అక్రమంగా నడుస్తున్న విక్రయ కేంద్రం మరింత వివాదాస్పదంగా మారింది. ఎటువంటి లైసెన్స్ లేకుండానే నెలల తరబడి కార్యకలాపాలు సాగిస్తున్న ఈ కేంద్రంపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ రెండు షాపుల వెనుక ఒక సిండికేట్ పని చేస్తోందని, అధికారిక షాపుల యజమానులే అక్రమంగా వ్యాపారం విస్తరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రభావశీల వ్యక్తుల అండదండలతోనే ఈ దందా కొనసాగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక గ్రామ పంచాయతీ పాత్రపై కూడా ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యులు, పాలకవర్గం ఈ అంశంపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. తెలుసుకుని మౌనం పాటిస్తున్నారా? లేక ఒత్తిళ్లకు లోనవుతున్నారా? అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. చట్టపరంగా గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వ్యాపారాలు నడవడం సబబేనా? సంబంధిత ఎక్సైజ్ శాఖ, స్థానిక పరిపాలన ఎందుకు స్పందించడం లేదు? అన్న విషయాలపై ప్రజలు సమాధానాలు కోరుతున్నారు. మరోవైపు, బెల్ట్ షాపుల ద్వారా గ్రామాల వరకు మద్యం సరఫరా పెరగడంతో యువతపై ప్రతికూల ప్రభావం పడుతోందని, కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ అనుమతులపై పూర్తి వివరాలు బహిర్గతం చేయాలి, అక్రమంగా నడుస్తున్న మూడో షాప్ ను తక్షణమే మూసివేయాలి,సిండికేట్ దందాపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిజానిజాలు వెలికితీస్తారా? లేక పర్వతగిరిలో మద్యం దందా ఇలాగే కొనసాగుతుందా? అన్నది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రతి బాలబాలిక పాఠశాలకు – కలెక్టర్ పిలుపు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటింటి సర్వే సందర్భంగా తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడి, చదువు ప్రాముఖ్యతను వివరించాలని, పిల్లల భవిష్యత్తు కోసం పాఠశాల విద్య ఎంత అవసరమో తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన బోధన వంటి సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొత్త విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభించే ఉచిత సదుపాయాలు, నాణ్యమైన విద్య, మౌలిక వసతుల గురించి వివరించి వారిని ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి పాఠశాల లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలన్నారు. బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా జిల్లాలో విద్యాశాతం పెంపొందించడమే లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. డిజిటల్ తరగతులు, ఇంటర్నెట్ సౌకర్యాలు, ఆధునిక బోధన పద్ధతులు, మధ్యాహ్న భోజనం, అలాగే పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనను బలోపేతం చేసి, విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో తల్లిదండ్రులకు నిశితంగా తెలియజేయాలన్నారు. అదే విధంగా గణితం, సైన్స్, ఇంగ్లీష్ వంటి సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువులో పురోగతి సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలన్నారు. విద్యార్థులను మంచి భవిష్యత్తు దిశగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23వ తేదీన జిల్లాలోని అన్ని పాఠశాలల్లో తప్పనిసరిగా తల్లిదండ్రుల–ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించాలని, ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, ప్రవర్తన, ఆరోగ్యం, నియమశీలత వంటి అంశాలపై చర్చించాలన్నారు. పీటీఎం సందర్భంగా తల్లిదండ్రులకు పిల్లల అభివృద్ధి కోసం పఠన అలవాట్లు, ప్రాథమిక గణిత సాధనపై దృష్టి పెట్టాలని సూచించాలన్నారు. కథల పఠనం, స్థానిక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, యోగా వంటి శారీరక కార్యకలాపాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని తెలిపారు. పీటీఎం ఒక సాధారణ కార్యక్రమం కాకుండా ప్రతి విద్యార్థి ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా వివరించే వేదికగా ఉండాలని సూచించారు. విద్యార్థుల మార్కులు, గ్రేడ్లు, మెరుగుదలపై తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అన్ని మండలాల ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన దృశ్యాలు











# శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ధ్వజారోహణంతో ప్రారంభం

**హనుమకొండ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో తేది: 19-04-2026 ఆదివారం నుండి 30-04-2026 గురువారం వరకు పది రోజుల పాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు నిన్న అంకురార్పణ జరుగగా ఈ రోజు అనగా దివి: 20-04-2026 సోమవారం మొదటి రోజు కార్యక్రమాలలో భాగంగా ధ్వజారోహణం జరిగింది.ధ్వజారోహణానికి ముందుగా చరుస్థానార్చన నిర్వహించిన అనంతరం భేరీపూజ జరిపి భేరీ తాడనం దేవతాహ్వానం ఆలయ అర్చకులు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.ఉదయం అమ్మవారిని పర్వతరాజకుమారి (మహేశ్వరి)గా అలంకరించి వృషభ వాహనం మీద, సాయంకాలం అమ్మవారిని మృగవాహినిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. నాలుగు పాదాలు కలిగిన వృషభాన్ని ధర్మస్వరూపంగా శాస్త్రాలు అభివర్ణించాయి. అట్టి వృషభ వాహనంపై పర్వతరాజకుమారిగా సేవింపబడుచున్న అమ్మవారిని దర్శించడం వల్ల ధర్మశ్రద్ధ కలుగుతుంది. వృషభ వాహనంపై మరియు మృగవాహనంపై సేవింపబడుచున్న అమ్మవారి దర్శనం



వల్ల సాధకుడికి చంచలత్వం పోయి స్థిరమైన బుద్ధికలిగి సాధన సక్రమంగా కొనసాగుతుంది. మరియు కన్యలకు వివాహమై మంచి భర్త దొరుకుతాడని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు.ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా వరంగల్ జిల్లా సగర (ఉప్పర) సంక్షేమ సంఘం వారు వ్యవహరించారు. ఈ రోజు బ్రహ్మోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేశారు. పూజానంతరం ఎం.ఎల్.ఏ శ్రీ రాజేందర్ రెడ్డి గారికి మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను సగర (ఉప్పర) కులస్తులు బహూకరించారు. ఈ రోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సగరకుల ప్రముఖులలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. సత్యం సాగర్, వడ్లకొండ కుమార స్వామి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, ఆయోధ్య సగర, నలుబోలు సతీష్, మంగునూరి రఘు సాగర్, తాడిశెట్టి విద్యాసాగర్ వందల మంది సగర కులస్తులు పాల్గొన్నారు. అనంతరం 500 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ జరిపారు. రేపు దివి: 21-04-2026 మంగళవారం రోజున ఉదయం మకరవాహన సేవ, సాయంకాలం చంద్రప్రభ వాహన సేవలు జరిపిన పిమ్మట అమ్మవారి ఎదుర్కోలు. ఈ రోజు అక్షయ తృతీయ కూడా కావడంతో దేవస్థానానికి భక్తులు పోటెత్తారు.సోమవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర సాంకేతిక విద్యా ముఖ్య కార్యదర్శి శ్రీమతి దేవసేన ఐఏ



ఎస్ సందర్శించారు.పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.దివి: 22-04-2026 బుధవారం రోజున సాయంకాలం జరువబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణము నందు పాల్గొనగోరు (పాల్గొనదలచిన) భక్తులు రూ॥ 516/-లు దేవస్థానము నందు చెల్లించి రశీదు పొందగలరు. కళ్యాణములో పాల్గొన్న భక్తులకు శేష వస్త్రములు, ప్రసాదములు అందజేయబడునని ఆలయ ఈ.ఓ శ్రీమతి రామల సునీత తెలిపారు.రామల సునీత కార్యనిర్వహణాధికారి & సహాయ కమీషనర్ తెలియచేశారు.

## గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న రాకేష్ రావు



**పరకాల, ఏప్రిల్ 20, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డుకు చెందిన మంద ఇందిర సురేష్ నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొని కనుకను అందచేసిన బిఆర్ఎస్ నాయకులు కొక్కిరాల రాకేష్ రావు,స్థానిక వార్డు కౌన్సిలర్ దుబాసి వెంకటస్వామి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శనిగరపు నవీన్,ఇంగిలి వీరేష్ రావు,ఎండీ హమీద్,దినేష్ చంద్ర,బండి వెంకటేష్,మంద నరేష్,కుమార్,ఎండీ షఫీ తదితరులు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- కొయ్యడ శ్రీనివాస్



**పరకాల, ఏప్రిల్ 20, (ప్రజా జ్యోతి):**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో చల్లో కాలేశ్వరం సీఎం సభకు తరలి వెళ్లిన పరకాల పట్టణ కార్యకర్తలు ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు 19 వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన జరుగుతుంది విద్యార్థి నిరుద్యోగులకు పేద బడుగు బలహీన వర్గాలకు రైతులకు రైతు కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది. అదేవిధంగా ప్రజల పక్షాన నిలబడే ప్రతి పేదవాడికి ఆకలి నింపడానికి సన్న బియ్యం, ప్రతి పేదవాడికి గూడు నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు, 200 ఉచిత యూనిట్ కరెంటు ,పది లక్షల ఆరోగ్యశ్రీ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి పేద వాడి కళ్ళలో ఆనందం చూడడమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకైక లక్ష్యం ముందుకు పోతున్నారు. కాబట్టి ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా సౌభాగ్యాలు ఉండాలని రైతుల పంటలు బాగా పండాలని రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది. రాష్ట్రం బాగుంటుందనే విధంగా ఈరోజు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతుందని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ కౌన్సిలర్ బండి శ్రీధర్, సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు శ్రవణ్ కుమార్, ఆయిల్ పెల్లి స్వామి, బండి రాజు, బండారి జయపాల్ ,ఎండి షఫీ ,జరుపుతుల గోపి, ఏకు సురేష్ ,కొయ్యడ కుమార్, సాయి ,రమేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల భూ సమస్య పరిష్కరించాలి

- కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన గొండ్వాన సంక్షేమ పరిషత్ నాయకులు




**ఏటూరు నాగారం ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గొండ్వాన సంక్షేమ పరిషత్ డిమాండ్ చేసింది. సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ కలెక్టర్ దివాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పూనెం సాయి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసులు ఏండ్ల తరబడి సాగు చేస్తున్న భూములకు ఇప్పటికీ హక్కులు కల్పించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. వెంకటాపురం మండలం కొమరం భీం కాలనీకి చెందిన ఆదివాసులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న భూములపై ఫారెస్ట్ అధికారులు అనవసరంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.గతంలో గిరిజనేతరుల నుంచి వచ్చిన ఇబ్బందులను ఎదుర్కొని సాగు చేస్తున్న భూములను ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు తమ భూమిగా ప్రకటించడం విచిత్రమని ఆయన అన్నారు. వాడగూడెం గ్రామంలోని సర్వే నెంబర్ 27లో దాదాపు 140 ఎకరాల రెవెన్యూ భూమి ఉన్నప్పటికీ, దానిని స్వాధీనం చేసుకోవడంలో రెవెన్యూ అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారో అర్థం కావడం లేదని ప్రశ్నించారు.అదే భూమిలో గిరిజనేతరులకు పహాని రికార్డులు నమోదు అవుతుండగా, ఫారెస్ట్ అధికారులు మౌనంగా ఉండటం ఆశ్చర్యకరమని మండిపడ్డారు. ఫారెస్ట్ భూముల్లో గిరిజనేతరులు అక్రమంగా పట్టాలు పొందుతున్నా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.కొమరం భీం కాలనీ ఆదివాసుల భూ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఆదివాసికి సాగు హక్కు కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. సమస్య పరిష్కారంలో అధికారులు స్పందించకపోతే త్వరలో ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు తురస చంటి, కొమరం భీం కాలనీకి చెందిన ఆదివాసులు రమేష్, సంతోష్, లక్ష్మయ్య, రాజేష్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వరుడి 893 జయంతి



**హన్మకొండ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**మహనీయుడు, మహాత్మా బసవేశ్వరుడి 893 జయంతి వేడుకలను సోమవారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహాత్ బాజ్ పాయి బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు మహాత్మా బసవేశ్వరుడు ఎంతో కృషి చేశాడన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి నరసింహ స్వామి, పలువురు వీర శైవ లింగాయత్ నాయకులు పాల్గొన్నారు

## ప్రణామ్ డే కేర్ సెంటర్ లోని వయో వృద్ధులకు హెల్త్ క్యాంప్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా కేంద్రంలోని ప్రణామ్ డే కేర్ సెంటర్ లో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర ఆదేశాలమేరకు జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత సూచనలతో సోమవారం వయోవృద్ధులకు హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ప్రత్యేక వైద్య బృందం రాయినిగూడెం పిహెచ్ సి డాక్టర్ నందకిషోర్, డాక్టర్ దీపిక డే కేర్ సెంటర్ లోని వయోవృద్ధులకు హెల్త్ చెకప్ నిర్వహించారు.ఈ క్యాంపులో వయోవృద్ధులకు బిపి షుగర్ టెస్టులు చేసి థైరాయిడ్ వంటి అన్ని రకాల టెస్టుల కోసం బ్లడ్ శాంపిల్ తీసుకోవడం జరిగింది.వారికి అవసరమైన మందులు ఇవ్వడం జరిగింది.ఈ క్యాంపులో సుమారు 35 మంది వయోవృద్ధులు హెల్త్ చెకప్ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నాగేంద్ర,ప్రాణమ్ డే కేర్ సెంటర్ సూపరిండెంట్ చుంచు రమేష్,రాయిని గూడెం పిహెచ్ సి ల్యాబ్ టెక్నీషియన్స్,నర్సులు,డే కేర్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## జాకారం మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- జాకారం మినీ గురుకులం హెచ్ఎం అనిత



**ములుగు ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి):** జాకారం మినీ గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల చేసుకోవాలని జాకారం మినీ గురుకులం హెచ్ఎం అనిత ఒక ప్రకటనలో కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూములుగు జిల్లా జాకారం లో గల గిరిజన సంక్షేమ మినీ గురుకులం బాలికల పాఠశాలలో 2026_27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందడానికి అర్హత కలిగిన గిరిజన బాలికలు ఆధార్ కార్డు, పుట్టిన తేదీ, కులం, ఆదాయం సర్టిఫికెట్లతో ఏప్రిల్ 19 నుండి మే 5 తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. సీట్ల వివరాలు ఒకటవ తరగతిలో 30 రెండవ తరగతిలో 10 మూడు నుంచి 5వ తరగతిలో 10 చొప్పున ఖాళీలు ఉన్నాయని తెలిపారు. సీట్ల ఎంపిక విధానం లాటరీ ద్వారా చేయబడును. ఎంపికైన గిరిజన బాలికలకు భోజన వసతి తో పాటు పాఠ్యపుస్తకాలు ,దుస్తులు అన్ని రకాల వసతులు కల్పించబడును అని మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్ 9618417603 ను సంప్రదించాలని ప్రిన్సిపల్ అనిత ఆర్ సి ఓ హరి సింగ్ తెలిపారు

## చెడుపాక అంజయ్య ను హాస్పిటల్ లో పరామర్శ

- 5,000 రూపాయలు ఆర్థిక సహాయం
- ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెడుపాక అంజయ్య అనారోగ్యంతో హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటుండగా వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి,పార్టీ ముఖ్య నాయకులు చెడుపాక యాకయ్య, బందు యాకయ్య, పరుశరాములు, ప్రశాంత్, నాగరాజు, ఆనందం, జగదాంబ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠ శాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత



**రాయపర్తి, ఏప్రిల్ 20 ప్రజా జ్యోతి** ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులకు అను భవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అన్నారు. సోమవారం మండలంలోని గన్నారం గ్రామంలో ఉపాధ్యాయ బృందం ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లోనే విద్యను అందిస్తున్నాం.మన పిల్లలను మనబడిలో చదివించుకొని పాఠశాల తో పాటు గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో రుచికరమైన రాగిజావ ,మధ్యాహ్న భోజనం ఉచిత పాఠ్యపుస్తకాల తో పాటు రెండు జతల యూనిఫార్మ్స్ ఇస్తున్నాం. పిల్లల చదువుపై శ్రద్ధ వహిస్తూ ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహణ అలాగే విద్యార్థులకు విజ్ఞానం మానసిక యుల్లాసం కొరకు పర్యటనలు విజ్ఞాన యాత్రలు నిర్వహిస్తూ విద్యార్థుల కు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వనమాల, సౌమ్య, వసంత, దివ్యవాణి, దయానంద్,సంపత్, నవీన్,పాల్గొన్నారు.

## వడ్లకొండవాసి పెద్ద రంగయ్యకు దళిత రత్న

**పర్వతగిరి, ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)**పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వల్లందాసు పెద్ద రంగయ్యకు తెలంగాణ ప్రభుత్వం దళిత రత్న అవార్డు ప్రదానం చేసింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మిన్ కుమార్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కరోనా కాలంలో సేవలు, తెలంగాణ ఉద్యమంలో పాత్ర, క్రీడల్లో ప్రతిభకు గాను ఈ గౌరవం లభించింది.



# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

- మండలాధ్యక్షులు బొక్క రామచంద్రయ్య



**రఘునాథపల్లి, ఏప్రిల్ 20, ( ప్రజాజ్యోతి )**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ప్రపంచ మేధావి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 20-20 విజన్ హైదరాబాద్ సైబరాబాద్ హైటెక్ సిటీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేసిన దిక్సూచి మరియు అమరావతి రాజధాని ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ముందుకు దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు రఘునాథపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 76వ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ మరియు స్వీట్లు మరియు పండ్లు పంపిన మరియు మండల నాయకులు బస్సాటి తానాజీ పుట్టినరోజు తో పాటు ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల మల్లేశం ఎండి.జహంగీర్, మండల ప్రధాన, కార్యదర్శి కొంగరి నర్సింగ రావు మరియు జిల్లా నాయకులు అడ్డూరి శ్రీనివాస్, మల్కాపురం చంద్ర మౌళి, ఇమ్మడిశెట్టి నగేష్,మాస శివ శంకర, కరే వంశీ, గండికోట యాదగిరి, మరాటి వీరస్వామి, కాదనూరు మధుసూదన్, ఉమ్మగొని శ్రీహరి, మచ్చ మధు, పిన్నింటి మల్లయ్య, పన్నాల వెంకటరమణ, గాజులపాటి అజయ్ మరియు తెలుగుదేశం కుటుంబ సభ్యులు పార్టీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## రైతన్నకు పండుగ

- రైతు భరోసా రెండో విడత నిధుల విడుదలకు ముహూర్తం ఖరారు.



**వర్ధన్నపేట ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలోని రైతు వేదికలో 99 రోజుల ప్రజా పాలన – ప్రజా ప్రణాళిక" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో టీవీ ద్వారా రాష్ట్ర స్థాయి రైతు ఉత్సవాలను వీక్షించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. రైతు భరోసా పథకం కింద రెండో విడతలో 1 నుండి 5 ఎకరాల లోపు భూమి కలిగిన సుమారు 45.11 లక్షల మంది రైతులకు రూ. 5,653 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు.ఇప్పటికే గత నెల 23న తొలి విడతలో ఎకరం లోపు భూమి కలిగిన 68 లక్షల మంది రైతులకు రూ. 3,590కోట్లను జమ చేసినట్లు గుర్తు చేశారు. భారీ నిధులతో రెండు విడతల్లో రైతులకు ఆర్థిక బలాన్ని అందించిన ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని పేర్కొన్నారు.రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**ఖానాపురం/ఏప్రిల్ 20(ప్రజా జ్యోతి)**ఖానాపూర్ మండలం అయోధ్య నగర్ గ్రామపంచాయతీ పరిధిలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కూస విమల లింగమూర్తి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూస విమల లింగమూర్తి మాట్లాడుతూ.. తీవ్ర ఎండల సమయంలో గ్రామ ప్రజలు మరియు ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉండేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. తన మామ కూస ఉపేందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గ్రామస్తులు, ప్రయాణికులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, పంచాయతీ సెక్రెటరీ రాకేష్, ఏఎన్ఎమ్ విజయరాణి, అంగన్వాడి టీచర్ జ్వలిత, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## వైన్స్ షాప్‌లో కుళ్లిన బీర్ల కలకలం

- ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక తనిఖీలు.
- నమూనాలు ల్యాబ్‌కు తరలింపు.






**వర్ధన్నపేట, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట పట్టణంలోని శ్రీ మల్లికార్జున స్వామి వైన్ షాప్‌లో నాణ్యతలేని బీర్ల విక్రయం కలకలం రేపింది. సోమవారం ఓ వినియోగదారుడు కొనుగోలు చేసిన బీరు బాటిల్‌లో చనిపోయిన పురుగు అవశేషాలు, ఫంగస్ ఉన్నట్లు గుర్తించాడు. దీనిపై షాప్ సిబ్బందిని ప్రశ్నించగా, "ఇలాంటివి కామన్" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం మరింత వివాదానికి దారి తీసింది.ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, వివరాలు సోషల్ మీడియాలో, ముఖ్యంగా వాట్సాప్‌లో వైరల్ కావడంతో ప్రజల్లో ఆందోళన వ్యక్తమైంది. వినియోగదారుడితో యాజమాన్యం ప్రవర్తించిన తీరు తీవ్ర విమర్శలకు గురైంది.సమాచారం అందుకున్న ఎక్సైజ్ సీఐ స్వరూప వెంటనే సిబ్బందితో కలిసి సంబంధిత వైన్ షాప్‌ను సందర్శించారు. అక్కడ ఉన్న బీరు నిల్వలను పరిశీలించి, అనుమానాస్పద బాటిళ్ల నుంచి నమూనాలను సేకరించారు. వాటిని ప్రయోగశాలకు పంపించి నాణ్యత పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.వైన్స్ షాప్‌లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అన్న దానిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టనున్నట్లు ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఘటనతో స్థానికంగా మద్యం నాణ్యతపై సందేహాలు వ్యక్తమవుతుండగా, వినియోగదారుల భద్రతపై అధికారులు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## నేడు సంగెంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమీక్ష

- అభివృద్ధి పనుల పై అధికారులతో ఎమ్మెల్యే భేటీ

**సంగెం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు(మంగళవారం)మధ్యాహ్నం 2:00 గంటలకు మండల అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి(MPDO)ఒక ప్రకటనలో తెలిపారు.పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరగనుంది.ఈ సందర్భంగా మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు పై చర్చించనున్నారు.ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు అందరూ తప్పనిసరిగా,సకాలంలో హాజరుకావాలని ఎంపీడీఓ ఆదేశించారు.

# రామాలయం భూమి పూజ చేసిన మంత్రి సీతక్క





**వెంకటాపూర్ ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో శ్రీ రామాలయం గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి సోమవారం పంచాయతీ రాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరై భూమి పూజ చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగ గ్రామంలో నిర్మిస్తున్న రామాలయం గుడి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహకరిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్,టిపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,పంచాయతీ రాజ్ శాఖ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నోజు సూర్యనారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవ జయంతి వేడుకలు



**వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి ):** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వెనుకబడిన కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా బసవ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాత్మా బసవ జీవితం, సూత్రాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు.సమానత్వం, సామాజిక న్యాయం, నైతిక విలువలను ప్రోత్సహించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ప్రతి ఒక్కరూ మహాత్మా బసవ ఆదర్శాలను ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత ఆయన సందేశాలను గ్రహించి బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుల నిలువు దోపిడీ.. గన్ని సంచులు లేవు బండ్లు రావు..!

- ఎకరాకు 25 క్వింటాళ్ల నిబంధనతో రైతులకు తీవ్ర నష్టం..
- సమస్యలు పరిష్కరించకుంటే ధర్నా చేస్తాం
- ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్



**సంగెం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి ):** మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత రైతు సమైక్య(AIKF) డిమాండ్ చేసింది.సోమవారం రోజున మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్,కామ్రేడ్ గోనె రామచంద్రు బృందం సందర్శించి,క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు.ఈ సందర్భంగా మహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఎకరాకు కేవలం 25 క్వింటాళ్ల 50 కిలోలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన పెట్టడం దారుణమన్నారు. ప్రస్తుతం ఎకరాకు 36 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని,మిగిలిన పంటను రైతులు ఎక్కడ అమ్ముకోవాలో తెలియక ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ ధరకే అమ్ముకుంటూ నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులు లేకపోవడం వల్ల రైతులు 25 రోజులుగా కేంద్రాల వద్దే నిరీక్షిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికీ సుమారు 100 మందికి పైగా రైతులు తమ పంటతో కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు,సౌకర్యాల లేమిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ వ్యక్తులు క్వింటాకు కేవలం రూ.1700 -1900 మాత్రమే చెల్లిస్తూ రైతులను మోసం చేస్తున్నారని,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాంటా వేసిన సరుకును తరలించడానికి వాహనాల కొరత వేధిస్తోందని,వెంటనే లారీలను ఏర్పాటు చేసి నిల్వలను తరలించాలని కోరారు.ఇప్పటికైనా రైతుల కష్టాన్ని గుర్తించి వెంటనే గన్ని సంచులను అందుబాటులోకి తేవాలని,దిగుబడి వచ్చిన మొత్తం పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఇస్మాయిల్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో రైతులందరినీ సమీకరించి ప్రభుత్వ కార్యాలయాల ముందు భారీ ఎత్తున ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు నాయకులు శ్రీనివాస్,శివకుమార్, జక్కా అశోక్,సోమిరెడ్డి రవి,యార సంపత్,రైతులు పాల్గొన్నారు

## పర్యావరణ హితమే లక్ష్యం..గొర్రెకుంటలో 'K R సోలార్ ఎనర్జీ' ప్రారంభం..!

- సౌరశక్తి వినియోగం పై అవగాహన పెరగాలి..
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు



**సంగెం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి ):** 15వ డివిజన్ గొర్రెకుంట పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన కే.ఆర్.సోలార్ ఎనర్జీ కార్యాలయాన్ని పరకాల అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు సోమవారం రోజున ఘనంగా ప్రారంభించారు.మహిళా మోర్చా అధ్యక్షురాలు బందెల రేణుక కరుణాకర్ భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో సౌరశక్తి పాత్ర కీలకమని,ప్రజలు విద్యుత్ ఆదా కోసం సోలార్ విధానాలను అలవర్చుకోవాలని సూచించారు.యువత మరియు మహిళా పారిశ్రామికవేత్తలు ఇలాంటి వినూత్న రంగాల్లోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ అధ్యక్షులు ల్యాదేళ్ల ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు శివకుమార్,జిల్లా కౌన్సిల్ మెంబర్ బిల్లా రమేష్,బీజేపీ సీనియర్ నాయకులు సతీష్ కుమార్,బీజేవైఎం అధ్యక్షులు కందుల రవివర్మ, బూత్ అధ్యక్షులు నారెడ్ల రాములు,జల్లా నాగరాజు,నిర్మల,పార్టీ కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో తగు జాగ్రత్తలు



**చిట్యాల( ప్రజా జ్యోతి ఏప్రిల్ 20,** మండల కేంద్రంలో సోమవారం స్థానిక సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ ఆదేశాల మేరకు జాతీయ ఉపాధి హామీ కూలీలకు ఎండాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి డాక్టర్ మనోజ్. నర్సింగ్ సూపరిండెంట్ సరోజిని, నర్సింగ్ ఆఫీసర్ శిరీష,ఎండలో పనిచేసే ఉపాధి హామీ కూలీలను ఉద్దేశించి పలు సూచనలను వివరిస్తూ ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు పని ముగించి తిరిగి సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు మాత్రమే పని చేయాలన్నారు. నేరుగా తలపై ఎండ పడకుండా రుమాలు చుట్టుకోవాలని ఎక్కువ మోతాదులో మంచి నీరు. కొబ్బరి నీళ్లు. మజ్జిగ. నిమ్మరసం. నాణ్యమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లను తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది కట్కూరి నరేందర్. కిరణ్. కారోబార్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో వేడెక్కిన రాజకీయ వాతావరణం

- మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు



**వర్ధన్నపేట, ఏప్రిల్ 20, ప్రజా జ్యోతి.** వర్ధన్నపేట నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం రోజురోజుకీ వేడెక్కుతోంది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని బీఆర్ఎస్ పార్టీ తరఫున రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ, ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు.మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ భూముల కబ్జాలకు పాల్పడుతూ వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని, కాంట్రాక్టర్‌గా కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రాజకీయ లాభాల కోసం పార్టీలు మారడం ఆయన అలవాటుగా మారిందని, బీజేపీలో చేరి తిరిగి బీఆర్ఎస్‌లోకి రావడం ప్రజలను మోసం చేసే చర్యగా పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అమలైన పథకాలపై కూడా కాంగ్రెస్ నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. దళితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, ఈ అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇదే సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై కాంగ్రెస్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతు భరోసా, రుణమాఫీ, ఇండిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, విద్యా రంగంలో మెరుగుదల వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు.అలాగే ప్రస్తుత ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మున్సిపల్ కోర్టు, సబ్ జైలు వంటి ప్రాజెక్టులు మంజూరై అమలవుతున్నాయని తెలిపారు. కొనారెడ్డి చెరువు మరమ్మతులు చేపట్టి రైతులకు మేలు చేస్తున్నారని చెప్పారు.రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పూర్తి మద్దతు ఇస్తారని, ఒకపక్షంగా విజయం సాధిస్తామని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ పరిణామాలతో వర్ధన్నపేట రాజకీయ రంగం మరింత రసవత్తరంగా మారుతోంది.

## మొక్కజొన్న కొనుగోలు జాప్యంపై రైతుల పక్షాన బీజేపీ నిరసన

♦ బిజెపి రాష్ట్ర నాయకులు లేక రామ్మోహన్ రెడ్డి



**పాలకుర్తి ఏప్రిల్ 20 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలో మొక్కజొన్న కొనుగోలు జాప్యం పై రైతుల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు.చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ సందర్శించిన అంతరం బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొక్క జొన్న కొనుగోలు ప్రక్రియ లో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని రైతుల పక్షాన నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. చాకలి ఐలమ్మ మార్కెట్ లో రోజుల తరబడి పంట నిల్వ ఉండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, కొనుగోలు కేంద్రాల్లో రవాణా వంటి సాకులు చెబుతూ కనీసం గన్ని బ్యాగులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు.ఆరు కాలం కష్టపడి లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన పంటను రోజుల తరబడి తేమ అంటూ తూకం వెయ్యడంలో జాప్యం చేస్తున్నారు.అదనుగా ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని,ఈ సమ స్యల పరిష్కారం చేసే దిశగా భారతీయ జనతా పార్టీ రైతుల ప్రక్షాన ముందుంటుందని రైతులతో రాజీవ్ చౌరస్తా లో ధర్నా నిర్వహించమని మొక్కజొన్నను వెంటనే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని, మార్కెట్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం నరేందర్,జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయ కులు కడుదుల నిరంజన్ రెడ్డి,కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు పైండ్ల రాజేష్, బీజేవైఎం నాయకులు కాగు నవీన్, పెండ్యాల గణేష్, నూకల నవీన్, సాయి ముకేశ్, ఎస్సీ మోర్చా నడిగడ్డ సందీప్, చిక్కుడు అశోక్, వంశీ ఇనుముల యాకన్నా, అశోక్, రాజు, నాయకు లతో రైతులు టిక్యా, ఉప్పలయ్య, శ్రీను, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి జాతీయ అధ్యక్షు లు చంద్రబాబు 76వ జన్మ దినమును ఘనంగా నిర్వహించారు

● టిడిపి మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న



**పాలకుర్తి ఏప్రిల్ 20 / ప్రజా జ్యోతి /** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన పురస్కరిం చుకొని సోమవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో కేకు కట్ చేసి స్వీట్లు పంచి ఘనంగ జన్మదిన వేడుకలను నిర్వహిం చారు. అనంతరం ప్రభుత్వ దవాఖాన లో రోగులకు బ్రేడ్, అరటి పండ్లు పంపిణి చేసారు.
ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ల్యాబ్ వెంకన్న మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, మహిళలకు డ్వాక్రా గ్రూప్ లు ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అబివృద్ధి చేశారని తెలిపారు.నీరుపెద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమలు చేశారని, యువతకు కొన్ని లక్షల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత చంద్రబాబు నాయుడుదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, వరంగల్ పార్లమెంట్ హడాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు గుగులోత్ రమేష్, మండల నాయ కులు రాంరెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ముదిరాజ్ నేతలను కలిసిన పాపయ్యపేట గ్రామస్థులు





**చెన్నారావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల పెద్దలు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి ముదిరాజ్ సామాజికవర్గ నేతలను మర్యాద పూర్వకంగా కలిశారు. ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ సమన్వయంతో ఈ భేటీ జరిగింది.గ్రామ కుల పెద్దలు ఈటల రాజేందర్, బండా ప్రకాష్, నీలం మధు, కాసాని వీరేష్‌లను వారి నివాసాల్లో కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజ్ సామాజికవర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేతల దృష్టికి తీసుకెళ్లారు.సానుకూలంగా స్పందించిన నేతలు ఈ భేటీ అనంతరం పాపయ్యపేట కుల పెద్దలు ఉప్పరి చిన్నస్వామి, సొసైటీ అధ్యక్షుడు హంస చంద్రయ్య మాట్లాడుతూ.. గ్రామంలోని సమస్యలపై రాష్ట్ర స్థాయి నేతలు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముదిరాజ్ నేతలను తమకు పరిచయం చేసి, ఈ భేటీకి సహకరించిన పులి దేవేందర్ ముదిరాజ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ చైర్మన్ ఉప్పరి వీరస్వామి, అన్నెబోయిన అనిల్ మాట్లాడుతూ.. ఈటల రాజేందర్, నీలం మధు, కాసాని వీరేష్‌లు తమ గ్రామానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. తమ కోసం సమయం వెచ్చించి, సమస్యలు విన్న నేతలకు గ్రామస్థుల తరపున, మెపా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య, పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ ఉప్పరి వీరస్వామి, కుల సభ్యులు అన్నెబోయిన అనిల్, ఉప్పరి నర్సింహస్వామి ముదిరాజ్ మెపా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహం భగ్నం

## చదువుకోవాల్సిన పసిమొగ్గను రక్షించిన అధికారులు





**చెన్నారావు పేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి )** పురిట్లోనే సంసార బంధం ముడివేయాలని చూసిన తల్లిదండ్రుల ప్రయత్నాన్ని ఐసీడీఎస్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా అడ్డుకున్నారు. మండలంలోని ఒక తండాలో మంగళవారం జరగాల్సిన బాల్యవివాహాన్ని సోమవారమే అడ్డుకొని, ఆ బాలిక భవిష్యత్తుకు భరోసానిచ్చారు. అసలేం జరిగిందంటే..స్థానిక తండాకు చెందిన ఓ బాలిక ఇటీవలె పదవ తరగతి పరీక్షలు పూర్తి చేసింది. ఆ బాలికను ఉన్నత చదువులు చదివించాల్సింది పోయి, కుటుంబ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవాలనే నెపంతో తల్లిదండ్రులు తొందరపడ్డారు. సమీప బంధువుతో పెళ్లి నిశ్చయించి, మంగళవారం ముహూర్తం ఖరారు చేశారు. పెళ్లికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి.ఈ విషయంపై ముందస్తు సమాచారం అందుకున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ వాసంతి నేతృత్వంలోని బృందం సోమవారం తండాకు చేరుకుంది. బాలిక తల్లిదండ్రులకు ఎంత నచ్చజెప్పినా వినకపోవడంతో, అధికారులు వెంటనే స్థానిక ఎస్సై రాజేష్ రెడ్డికి సమాచారం అందించారు.

**పోలీసుల కౌన్సిలింగ్:**
పోలీసులు తండాకు చేరుకుని కుటుంబ సభ్యులను స్టేషన్ కు తరలించారు. బాల్యవివాహం చట్టరీత్యా నేరమని,దీనివల్ల బాలికల ఆరోగ్యం, భవిష్యత్తు ఏ విధంగా దెబ్బతింటుందో వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు.

**చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగింత:**
అనంతరం బాలిక తల్లిదండ్రులను జిల్లా కేంద్రంలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సిడబ్ల్యూసి) ముందు హాజరుపరిచినట్లు సూపర్ వైజర్ వాసంతి తెలిపారు.చదువుకోవాల్సిన వయసులో పెళ్లి చేసి బాలిక జీవితాన్ని అంధకారం చేయవద్దని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ ఆపరేషన్ లో ఐసీడీఎస్ సిబ్బంది కల్పన, మౌనిక, ఎన్జీవో ప్రతినిధి మౌనిక, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 33 శాతం రిజర్వేషన్ బిల్లులో ఓబిసిలకు అన్యాయం చేసిన మోడీ సర్కార్

● జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర




**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి) :** 33 శాతం రిజర్వేషన్ బిల్లులో ఓబిసిలకు మోడీ సర్కార్ అన్యాయం చేసిందని దీనిని మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిర అన్నారు. సోమవారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రవెల్లి స్వర్ణ, జనగామ డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి ల ఆదేశాల మేరకు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికేఇందిర ఆధ్వర్యంలో 33 శాతం రిజర్వేషన్ బిల్లులో ఓబిసిలకు మోడీ సర్కార్ అన్యాయం చేసిందని, దీనిపై మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. మోదీ సర్కార్ మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఓబిసి వర్గాలకు అన్యాయం చేస్తుందని, 146 కోట్ల జనాభాలో 48 శాతం ఓబీసీలకు అన్యాయం జరిగిందని, మహిళా బిల్లు ముసుగులో డి లిమిటేషన్ తెచ్చారని, ఈ బిల్లు వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగుంది కాబట్టి ఈ బిల్లును ఇంత హడావుడిగా తీసుకువచ్చారని, ప్రధాని మోదీ డి లిమిటేషన్ బిల్లులో దక్షిణాది రాష్ట్రాలను ఈశాన్య రాష్ట్రాలను బలహీనం చేయడానికి ఈ బిల్లును ప్రవేశపెట్టారని, ఈ కుట్రపూరితమైన చర్యలకు చెక్ పెట్టడానికి విపక్ష నేత రాహుల్ గాంధీ, మిత్రపక్షాలు, ఎన్డీఏ కూటమి, ఈ మహిళా బిల్లును అడ్డుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మహిళల పక్షపాతి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని మొట్టమొదటి సారి ప్రధానమంత్రి మహిళ ఇందిరా గాంధీ, మొదటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్, మొదటి లోకుసభ స్పీకర్ మీరా కుమారి, ఇలా మహిళలకు మొదటి స్థానం ఉండేటట్లు చూడడం చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తున్నారనీ, మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రెటరీ వంగాల కళ్యాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని బేగం, బ్లాక్ అధ్యక్షరాలు జక్కుల అనిత, పట్టణ అధ్యక్షురాలు ఇస్తారే శ్రీలత, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరి, వార్డు అధ్యక్షులు నవనీత, రజియా బేగం, జోయల్, సుమతి, దేవేంద్ర, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ ఐఆర్ మ్యాపింగ్ ను వేగవంతం చేయాలి

## ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**జనగామ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం, హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ కొన్ని రాష్ట్రాల్లో ఎస్ ఐఆర్ మ్యాపింగ్ 95 శాతానికి పైగా పూర్తయిందని, తెలంగాణలో కూడా అదే స్థాయిలో పురోగతి సాధించేందుకు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈఆర్ఓలు, ఏఈఆర్వోలు తమ పరిధిలోని బూత్ లెవెల్ అధికారులు బిఎల్ఓలు, సూపర్వైజర్లకు స్పష్టమైన దిశానిర్దేశం అందిస్తూ క్షేత్రస్థాయిలో పనులను క్రమబద్ధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల నియామకంపై ఇప్పటికే ఆయా పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినందున, వారి సహకారాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బిఎల్ఓలతో సమన్వయం పెంచుకుని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు రావడం ద్వారా మిగిలిన ప్రాంతాల్లో పనులను వేగంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ ప్రక్రియలో ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా 2002 ఓటరు జాబితాతో పోల్చి, పేర్లు లేని అర్హులైన పౌరులను గుర్తించి, ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి, వారి పేర్లను నమోదు చేయాలని సూచించారు. ఓటరు నమోదు శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హుడు ఓటరుగా నమోదు కావడం ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీధర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య రత్న జాతీయ అవార్డు అందుకున్న కెటిపిపి సీనియర్ కెమిస్ట్ తిరుపతి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 20** బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర సదస్సులో కెటిపిపి సీనియర్ కెమిస్ట్ మోతె తిరుపతి సాహిత్య రత్న జాతీయ అవార్డు"ను అందుకున్నారు. ఏప్రిల్ 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా అవార్డు ప్రదానం చేశారు. కవిత్వం, పాటలు ఇతర సాహిత్య రచనల ద్వారా సమాజానికి సేవలందించి నందుకు గాను తిరుపతి కి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల నుండి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, రచయితలు, గాయకులు గిద్దె రాంనర్సయ్య, కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్న కెటిపిపి సూపరింటెండింగ్ ఇంజినీర్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 20** బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ తెలంగాణ రాష్ట్ర సదస్సులో కెటిపిపి సూపరింటెండింగ్ ఇంజినీర్ జువ్విగుంట రామకృష్ణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డును అందుకున్నారు. ఏప్రిల్ 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ చేతుల మీదుగా ఈ అవార్డు ప్రదానం చేశారు.కార్మికులు, ఉద్యోగులు, అర్టిజన్ వర్గాల సమస్యలపై అవగాహన కల్పించి, వాటి పరిష్కారానికి కృషి చేసినందుకు గాను రామకృష్ణ కి ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి బిసి, మైనారిటీ వర్గాల సాహిత్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఈ అవార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలోని 31 జిల్లాల నుంచి సుమారు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, రచయితలు, గాయకులు గిద్దె రాంనర్సయ్య, కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## అభివృద్ధి పేరుతో ఆలయాల జోలికి వస్తే ఊరుకునేది లేదు

- బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి & నర్సంపేట నియోజక వర్గ సంస్థాగత కన్వీనర్ -గుడిపూడి రాధాకృష్ణ



**నర్సంపేట ఏప్రిల్ 20 (ప్రజాజ్యోతి)** నర్సంపేట నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామ సమీపంలో ఉన్న మట్టి కోటలో నిర్మించుటకు ప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది.కానీ మట్టికోటలో శివాలయం ఉన్నది.ప్రతాపరుద్రుడు పరిపాలించిన కాలంలో సుల్తానుల దాడుల నుండి రాజ్యాన్ని కాపాడుకోవడానికి అశోక్ నగర్ గ్రామ సమీపంలో మట్టి కోటలను అందులో శివాలయమును నిర్మించడం జరిగింది.ప్రతాపరుద్రుని కాలంలో విశిష్ట పూజలు జరిగిన శివాలయం తర్వాత ముష్కర్ల దాడులలో గుప్త నిధుల తవ్వకాలవల్ల ధ్వంసం అయినది.ఆ శివాలయానికి సంబంధించి 14ఎకరాల భూమి ఉన్నట్టు కూడా తెలిసింది. ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణం కొరకు ఆ యొక్క మట్టి కోటను అధికారులు పరిశీలించినట్టు తెలిసింది. మట్టి కోటలోని పురాతన శివాలయం భూముల గురించి విచారణ జరిపీ పురాతన శివాలయాన్ని పునర్ నిర్మించాలని కోరుచున్నాను.అభివృద్ధి కి మేము వ్యతిరేకం కాదని, ఆలా అని అభివృద్ధి పేరుతో శివాలయంను తొలగిస్తే ఊరుకునేది లేదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని.శివాలయం నిర్మించే వరకు పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాను.

## ఉపాధి హామీ రక్షణకే మన పోరాటం

- వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు
- బిజెపి ప్రభుత్వం చట్టాన్ని నిర్వీర్యం చేస్తోంది - జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య
- చెన్నారావుపేట మండల మహాసభలో నూతన కమిటీ ఎన్నిక



**చెన్నారావుపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** పేదల బతుకుదెరువుకు భరోసా ఇచ్చే ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి వ్యవసాయ కార్మికులంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం మండల 6వ మహాసభ ఘనంగా జరిగింది. ఈ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని సమ్మయ్య మండిపడ్డారు. బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించకుండా వ్యవసాయ కూలీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని విమర్శించారు. పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, కూలీల పొట్ట కొట్టే చర్యలను సహించబోమని హెచ్చరించారు. చట్టం మనుగడ కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.మహాసభ అనంతరం చెన్నారావుపేట మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షురాలుగా బుడిగె యాదమ్మను, కార్యదర్శిగా బూలె చంద్రకళ ను,ఉపాధ్యక్షులుగా మండల స్వరూప, మూగల సారమ్మ, సహాయ కార్యదర్శులుగా మాదాసి కల్పన, ఎస్కే సైదా, తప్పట రమేష్, చిలువేరు కలమ్మ,వీరితో పాటు మరో 19 మందిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నవీన్ల స్వామి, మహిళా కూలీల జిల్లా కన్వీనర్ మొగులోజు శారద, నాయకులు అల్లం నారాయణ,వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో బసవేశ్వరుని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు



**పాలకుర్తి, ఏప్రిల్ 20/ ప్రజా జ్యోతి /** బసవేశ్వరు డు సామ్యవాద సమాజ సంస్కర్త, సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన మహనీయుడని అన్నారు..సోమవారం బసవేశ్వరుని 893 వ జయంతి వేడుకలను మహాకవి సోమనాథ స్మృతి వనంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం,సోమనాథ కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి బసవేశ్వరుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డాక్టర్ రాపోలు సత్యనారా యణ, సిపిఐ ఎంఎల్ లేబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా, పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు విజేందర్, గుమ్మడి రాజుల సాంబయ్య, పులి గణేష్ మాట్లాడుతూ ప్రపంచంలో మొదటి పార్లమెంట్ రూపకల్పన చేసింది బసవేశ్వరుడని, సమాజంలో నేటి రాజకీయాలకు బసవ తత్వం ఆలంబన కావాలని ఆకాంక్షించారు. రాజ్యాంగ నిర్మాణం కూడా బసవేశ్వరుని ఆలోచనా విధానం నుండే రూపకల్పన చేయబడిం దని అన్నారు. ప్రభుత్వా లు బసవతత్వాన్ని అవలంబిస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నాయని, ఆచరణలో పెట్టాలని కోరారు. రాబోయే కాలంలో పాలకుర్తిలో బసవ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం బస వేశ్వరుని సమతాభావన స్ఫూర్తిని కొనసాగించా లని, ఈ ప్రాంతంలోని లింగాయత్ లను ఏకం చేసి బసవ తత్వాన్ని, స్ఫూర్తిని పెంపొందించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న శివాచార్య, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, సోమనాథ కళాపీఠం కార్యదర్శి ఇమ్మడి దామోదర్, కోశాధికారి రాపాక విజయ్, సభ్యులు బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధుసూదన్, పాత్రికేయుల అధ్యక్షులు గూడూరు లెనిన్, గ్రామ పంచాయతి వార్డు సభ్యులు వీరమనేని హనుమంతరావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీగా తరలివెళ్లిన మండల ప్రజలు



**టేకుమట్ల ఏప్రిల్ 20 ప్రజాజ్యోతి న్యూస్** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూరిపల్లి లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ గౌడ్,ఎంపీడీవో అనిత, తహసిల్దార్ స్వరూప రాణి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాలలో నుండి అధిక సంఖ్యలో బహిరంగ సభకు రైతులు,మహిళా లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం సభలో రైతులకు రైతు భరోసా రెండో విడత విడుదల చేయనున్నట్లు రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమం కోసం పాటుపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టమే తన కష్టంగా..

- **నీటి ఎద్దడి నివారణకు సంగెం సర్పంచ్ లలిత-రమేష్ యాదవ్ కృషి..!**



**సంగెం,ఏప్రిల్20(ప్రజాజ్యోతి):**వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తగా స్థానిక సర్పంచ్ పేర్ల లలితా-రమేష్‌యాదవ్ సోమవారం రోజున మరమ్మతు పనులు చేపట్టారు.మండల పరిధిలోని సంగెం గ్రామంలో ఇప్పకాయల వీరస్వామి ఇంటి వద్ద గత కొంతకాలంగా పాడైపోయిన బోరింగ్‌ను సర్పంచ్ స్వయంగా పర్యవేక్షించి,రిపేరు చేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లలితా మాట్లాడుతూ..ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో గ్రామస్తులకు నీటి ఎద్దడి రాకుండా గ్రామ పంచాయతీ పాలకవర్గం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు.ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వార్డుల వారీగా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.తాగునీటి విషయంలో ఫిర్యాదులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్స్ లో పోషన్ పక్వాడ ప్రోగ్రాము





**మహాముత్తారం,ఏప్రిల్ 20. ప్రజాజ్యోతి**మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని మహముత్తారం మండలంలోని ములుగుపల్లి అంగన్వాడి సెంటర్స్ లో పోషన్ పక్వాడ ప్రోగ్రాము నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ రాధిక రెడ్డి హాజరై మాట్లాడుతూ వెయ్యి రోజుల ప్రాముఖ్యత బాల్య రంభ దశ గురించి మరియు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు. గ్రామంలోని పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ సెంటర్లో అందించే సేవలను సద్వినియోగపర్చుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే ప్రతి గర్భిణీ కూడా రక్తహీనతతో బాధపడకుండా పౌష్టికాహారం తీసుకుంటూ ఐరన్ మరియు కాల్షియం టాబ్లెట్స్ ను వినియోగిస్తూ ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మని ఇవ్వాలని తెలిపారు. ప్రతి కిషోర బాలిక కూడా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పల్లిపట్టిలను క్రమం తప్పకుండా వాడి రక్తహీనతను నివారించాలన్నారు. స్థానిక ఆహార పదార్థాలు చిరుధాన్యాలను ఉపయోగించి వివిధ రకాల ఆహార వంటకాలను తయారు చేయడం పై అవగాహన కల్పించారు. జంక్ మరియు ప్యాకెట్ ఆహార పదార్థాల వలన కలిగే హానిపై అవగాహన కల్పించడం జరిగినది పిల్లల అభివృద్ధి మైలురాళ్లను విహెచ్ఎస్ఎండి సమయంలో ప్రతి అంగన్వాడీ టీచర్ తల్లిదండ్రులకి సంరక్షణపై అవగాహన నిర్వహించారు. ప్రీ స్కూల్ ఆవశ్యకతను గురించి వివరించడం జరిగినది. ప్రీస్కూల్ అసెస్మెంట్ కార్డ్స్ పిల్లలకు డిస్ట్రిబ్యూషన్ చేశారు అలాగే పాఠశాల సంసిద్ధత పై పిల్లలతో ఆక్టివిటీస్ చెపించారు. గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ ప్రీ స్కూలు కార్యక్రమాల గురించి దాని ఆవశ్యకతను గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ రాధిక మేడం సూపర్వైజర్ నాగరాణి , గ్రామ సర్పంచ్ పురుషోత్తం సునీత ఉపసర్పంచ్ మండపు లక్ష్మి ఎంమల్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మి వార్డు మెంబర్ రమేష్ అంగన్వాడీ టీచర్లు ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువత మత్తు,పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

- **టిపిసిసి సభ్యులు పెండం రామానంద్**

**నర్సంపేట ఏప్రిల్ 20 (ప్రజా జ్యోతి)** రాయ్ ఫిట్నెస్ స్టూడియో 2026 జిమ్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న.టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ నర్సంపేట పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో గల రాయ్ ఫిట్నెస్ స్టూడియో మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన ఫిట్నెస్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన టీపీసీసీ సభ్యులు పెండం రామానంద్ ఈ సందర్భంగా వారు క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు ప్రైజ్ మనీ స్పాన్సర్ చేస్తూ..టోర్నమెంట్ విజేతలకు నగదు,సర్టిఫికెట్లు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ యువత గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని. చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా ఉండటానికి క్రీడలు వ్యాయామశాలల పాత్ర కీలకమని.. ఆరోగ్యకరమైన శరీరం ఉంటేనే ఆలోచనలు కూడా ఆరోగ్యంగా ఉంటాయని,తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు.యువత వ్యాయామశాలలను విడిచిపెట్టడం వల్లే డ్రగ్స్ వంటి అలవాట్ల వైపు మొగ్గు చూపుతున్నారని,అందుకే



క్రీడా సంస్కృతిని పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాలకు సహకారం అందిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు.నర్సంపేట యువత సన్మార్గంలో నడవాలని..బంగరు భవిష్యత్తును అందుపుచ్చుకొ వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.జిమ్ చేయడం వలన ఫిట్నెస్ తో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిపించడానికి ఎంతగానో దోహదపడుతుందని వారు అన్నారు.జిమ్ శిక్షణ కేవలం శరీరాన్ని దృఢంగా మార్చుకోవడమే కాకుండా, మనసును కూడా క్రమశిక్షణతో ఉంచుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాయామం అలవాటు చేసుకోవాలని సూచించారు.గెలుపోటముల కంటే పోటీలో పాల్గొనడం ముఖ్యమని,ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తిని చాటడం గొప్పతనం అని తెలిపారు.అనంతరం రాయ్ ఫిట్నెస్ స్టూడియో మేనేజ్మెంట్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ,24వ వార్డు కౌన్సిలర్ బత్తిని రాజేందర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు,స్పాన్సర్ శంకరభక్తుల శివ కృష్ణ,రాయ్ ఫిట్నెస్ మేనేజ్మెంట్ సభ్యులు వంకుడోత్ గోపాల్,భూక్య గణేష్, ధారావత్ రాజు సహకారాలు ఉప్పల శాలూమ్,సైఫా సురేష్,తిరుమల్, కళ్యాణ్,బాదం రంజిత్,దేవోజు హేమంత్,చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులను ఖండించిన ప్రజా సంఘాల నాయకులు



**మహాముత్తారం, ఏప్రిల్ 20, ప్రజాజ్యోతి** కాటారం సబ్ డివిజన్‌కు ముఖ్యమంత్రి రాక సందర్భంగా పోలీసులు చేపట్టిన ముందస్తు అరెస్టులను ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమైన ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలను ముందస్తుగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అన్నారు.ప్రజలు తమ సమస్యలను శాంతియుతంగా తెలియజేయడం రాజ్యాంగబద్ధ హక్కు అని, ఆహక్కును హరించేలా పోలీసులు వ్యవహరించడం సరికాదన్నారు. సీఎం పర్యటన పేరుతో ప్రజాసంఘాల నాయకులను ఇండ్ల వద్దనే నిర్బంధించడం, స్టేషన్లకు తరలించడం, బెదిరింపులకు పాల్పడడం అన్యాయమని మండిపడ్డారు.జిల్లాలో నిరుద్యోగం, భూ సమస్యలు, రేషన్, పెన్షన్లు, సంక్షేమ పథకాల అమలులో ఉన్నలోపాలపై ప్రశ్నించే వారిని అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపారు. ప్రభుత్వం ప్రజల గళాన్ని వినాలి గానీ, పోలీసు నిర్బంధాలతో అణచివేయకూడదన్నారు.అదుపులోకి తీసుకున్న ప్రజాసంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంపై సీఎం స్పందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ప్రజాసంఘాల నాయకులు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్. కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీధర్. తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్. దళిత బంధు సాధన కమిటీ జిల్లా నాయకులు బొబ్బిలి వెంకటి. లక్ష్మయ్య. జాడి రాజబాబు బిజెపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పున్నం బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూగుల్ వంశీ నాయక్. దుర్గం శ్రీశైలం నేత.తదితరులు ఉన్నారు.

## సేవా రత్న జాతీయ అవార్డును అందుకున్న అజంతా యూత్ అధ్యక్షుడు మిట్టపల్లి అరవింద్

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 20** బహుజన సాహిత్య అకాడమి నేషనల్ అవార్డు 2026 సంవత్సరమునకు గానుప్రముఖ సంఘ సేవకులు గణపురం మండలం బస్వరాజు పల్లి గ్రామంలోని అజంతా యూత్ అధ్యక్షుడుకి మిట్టపల్లి అరవింద్ సేవా రత్న జాతీయ అవార్డు అందుకున్నారు ఏప్రిల్ 19వ తేదిన హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య ఆకాడమి 9వ తెలంగాణ స్టేట్ కాన్ఫరెన్స్ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధా కృష్ణ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.ఈ సంధర్భంగా నల్లా రాధాకృష్ణ మట్లాడుతూ ఎస్.సి ఎస్.టి., బి.సి. & మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏట ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలియజేశారు. తెలంగాణలోని 31 జిల్లాల నుండి సుమారుగా 300 మంది పాల్గొన్నారు తెలియజేశారు.అవార్డు అందజేసిన వారితో పాటుగ ఉన్నవారు రాష్ట్ర కమిటీ సభ్యులు తాటికంటి ఐలయ్య, బొమ్మకంటి రాజేందర్ తదితరులు ఉన్నారు



## పేద ప్రజలకు అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

- **ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**పాలకుర్తి ఏప్రిల్ 20 / ప్రజా జ్యోతి /** పేద ప్రజలకు అండగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమ వారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్ పథకాల చెక్కులను పాలకుర్తి, మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన 24 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 24,02,784/- విలువైన చెక్కులను అందజేశారు. కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/- విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లా డుతూ, రాష్ట్రప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఆర్థిక భారం తగ్గించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను వినియో గించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచు లు, పార్టీ సీనియర్ నాయకులు, అధికారులు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.